# ఆశుకవిత

ఆశుకవిత అనేది మనకి ఉన్న చతుర్విధ కవితాభేదాలలో ఒకటి. కొంత మంది కవులు సాధారణంగా బాగా ఆలోచించి, సావధానంగా కవిత చెబుతారు. అలా కాకుండా కొందరు కవులు వచనంలో మాట్లాడినట్లే వేగంగా భావాన్ని చందోనియమబద్ధంగా వ్యక్తం చేస్తారు. దీనినే ఆశుకవిత్వం అంటారు. ఇలాంటి ఆశుకవిత చెప్పేవారు చాలా అరుదు.

కాని తెలుగువారి గొప్పదనం ఏమిటి అంటే చాలా మంది కవులు ఈ విద్యని బాగా పోషించారు. ఉదాహరణకి జక్కన, పెద్దన, భట్టుమూర్తి, ధర్మన, మాడభూషి, తిరుపతి వేంకట కవులు, కొప్పరపు వారు ఇలా ఎంతో మంది మన తెలుగుదేశంలో ఉన్నారు.

ఇక ఆశుకవితకి వస్తే ఆశుకవితలో ఆశుకవిత, సమస్యాపూరణం, శతలేఖిని, సమయలేఖినీ విద్యలు, మాలికా కవిత్వం అనే విభాగాలు ఉన్నవట.

తత్కాలోచితముగా, త్వరితంగా, నిరర్గళంగా ధారాశుద్ధితో కవిత చెప్పడమే ఆశుకవిత. కొందరు గంటకు నూటికి పైగా పద్యాలు ఆశువుగా చెప్పి శతఘంట కవులుగా ప్రసిద్ధులయ్యారు.

ఈ ఆశుకవిత గూర్చి, ఆశుకవిత చెప్పే కవుల గురించి మీకు ఇంకా ఏమన్నా ఇతర వివరాలు తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**Keywords: ASukavita, ASukavitvam ceppE kavulu, samasyApUraNam, SatalEkhini, samayalEkhinI vidyalu, mAlikA kavitvam, jakkana, peddana, bhaTTumUrti, dharmana, mADabhooshi, tirupati vEnkaTa kavulu, kopparapu vAru**



PDF created with pdfFactory trial version www.pdffactory.com